కలెక్టరేట్‌లో రీసర్వే డేటా ప్రొసెసింగ్ సెంటర్

ప్రజాశక్తి - భీమవరం

జిల్లా కలెక్టరేట్ మొదటి అంతస్తులో ఏర్పాటు చేసిన రీసర్వే డేటా ప్రొసెసింగ్ సెంటర్‌ను జెసి ఎన్.రామ్‌సుందర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. జెసి సెంటర్ లోపల భాగాన్ని పరిశీలించిన అనంతరం 15 రోజుల్లో మౌలిక సదుపాయాలు కల్పించి రీసర్వే డేటా ప్రొసెసింగ్ పనులను మొదలు పెట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ కె.కృష్ణ వేణి, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, జిల్లా కలెక్టరు కార్యాలయ ఎఒ వై.దుర్గా కిషోర్ పాల్గొన్నారు.

సర్వే డేటా ప్రొసెసింగ్ సెంటర్ పరిశీలిస్తున్న జెసి రామ్‌సుందర్ రెడ్డి

జెడ్‌పి చైర్మన్.. ఉన్నట్టా.. లేనట్టా..!

జిల్లాకు ప్రథమ పౌరుడు ఉన్నట్టా.. లేనట్టో తెలియక అంతా అయోమయం నెలకొంది. చైర్మన్ పదవికి కవురు శ్రీనివాస్ రాజీనామా చేసి రోజులు గడుస్తున్నా కొత్త చైర్మన్ ఎన్నికపై తాత్సారం ఎందుకు చేస్తున్నారో అర్థంకాని పరిస్థితి నెలకొంది. వైస్ చైర్మన్‌కు ఇన్‌ఛార్జి చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించాలనే నిబంధన సైతం అమలు చేయకపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. జెడ్‌పి చైర్మన్ ఎన్నిక అసలు జరుగుతుందా.. ఇన్‌చార్జిగా వైస్ చైర్మన్‌కు బాధ్యతలు ఇస్తారా అనేది తెలియని పరిస్థితి నెలకొంది. జెడ్‌పి చైర్మన్ ఎన్నిక తాత్సారం వెనుక కొంతమంది చక్రం తిప్పుతున్నట్లు ప్రచారం సాగుతోంది.

చైర్మన్ పదవికి 13 రోజుల క్రితమే కవురు రాజీనామా
వైస్ చైర్మన్‌ను ఇన్‌ఛార్జిగా నియమిస్తారా, లేదా?
ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ఇచ్చేవరకూ చైర్మన్ కుర్చీ ఖాళీయేనా
బదిలీల నుంచి అన్ని ఫైళ్లపైనా చైర్మన్ సంతకాలు అవసరమే
ఏం జరుగుతుందో జెడ్‌పిటిసిలకే తెలియని వైనం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో 48 మండలాలు, దాదాపు 900 వరకూ గ్రామాలు ఉన్నాయి. జిల్లాను ముందుండి నడిపించే జెడ్‌పి చైర్మన్ పదవి ఖాళీగా ఉండటంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనల ప్రకారం జెడ్‌పి చైర్మన్ రాజీనామా చేస్తే వైస్ చైర్మన్‌కు వెంటనే ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగిస్తారు. ఇక్కడ అటువంటి పరిస్థితి సైతం లేకుండా పోయింది. జెడ్‌పిలో ప్రతి ఫైల్‌పై చైర్మన్ సంతకం తప్పనిసరి. అలాంటి పదవికి సంబంధించి తీవ్ర నిర్లక్ష్యం కొనసాగుతోంది. జెడ్‌పి చైర్మన్‌గా ఉన్న కవురు శ్రీనివాస్ స్థానిక సంస్థల కోటాలో ఎంఎల్‌సిగా ఎన్నికయ్యారు. ఈ నెల 15న కవురు శ్రీనివాస్ ఎంఎల్‌సిగా ప్రమాణస్వీకారం చేశారు. దీంతో ఆయన జెడ్‌పి చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. ఇది జరిగి దాదాపు 13 రోజులవుతోంది. నిబంధనల ప్రకారం జెడ్‌పి చైర్మన్ పదవికి రాజీనామా చేస్తే వైస్ చైర్మన్‌కు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించి ఫైళ్లేవీ ఆగకుండా ముందుకు నడిపిస్తారు. జెడ్‌పి వైస్ చైర్మన్లుగా తాళ్లపూడి జెడ్‌పిటిసి పోతిన శ్రీలేఖ, పెదవేగి జెడ్‌పిటిసి పెనుమాల విజయబాబు ఉన్నారు. నిబంధనల ప్రకారం వీరిలో ఒకరికి ఇన్‌ఛార్జి చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించాలి. ఇప్పటి వరకూ అది జరగలేదు. జెడ్‌పి చైర్మన్ పదవి ఖాళీగా ఉంచడం నిబంధనలకు విరుద్ధమని చెబుతున్నారు. చైర్మన్ అయినా ఉండాలి లేకపోతే స్పెషల్ ఆఫీసర్‌గా కలెక్టర్ అయినా ఉండాలి తప్ప ఖాళీగా మాత్రం ఉండకూడదు. ఎందుకంటే జిల్లాకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు అనేకం ఉంటాయి. ఆ ఫైళ్లపై చైర్మన్ సంతకాలు కీలకం. ప్రస్తుతం బదిలీల వ్యవహారం జరుగుతోంది. బదిలీల ఫైళ్లపై చైర్మన్ సంతకం చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో చైర్మన్ పదవికి సంబంధించి ఎన్నిక, నియామకంపై తాత్సారం అందరినీ విస్మయానికి గురిచేస్తోంది.

జెడ్‌పి చైర్మన్ ఎన్నిక జరిగేనా..?

జెడ్‌పి చైర్మన్ తన పదవికి రాజీనామా చేసినప్పుడు ముందుగా వైస్ చైర్మన్‌కు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగిస్తారు. జిల్లాలో ఇప్పటి వరకూ అది జరగలేదు. తర్వాత ఎన్నికల కమిషన్‌కు చైర్మన్ పదవి ఖాళీగా ఉన్నట్లు తెలియపర్చాలి. ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేస్తుంది. అప్పుడు జెడ్‌పి సమావేశం నిర్వహించి నిబంధనల ప్రకారం చైర్మన్ ఎన్నిక జరగాల్సి ఉంది. ప్రస్తుత చైర్మన్ రాజీనామా చేసి రోజులు గడిచిపోతున్నా ఏదీ నిబంధన ప్రకారం జరగని పరిస్థితి నెలకొంది. జిల్లా పరిషత్‌లో ఏం జరుగుతుందో జెడ్‌పిటిసిలకు సైతం తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం తీసుకుంటున్న నిర్ణయాలను సైతం పాత తేదీల్లో చూపిస్తూ ముందుకు సాగుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విమర్శలకు ప్రధాన కారణం జెడ్‌పి చైర్మన్ పదవి ఖాళీగా ఉండటమేనని చెప్పొచ్చు. జెడ్‌పి చైర్మన్ నియామకం, ఎన్నికకు సంబంధించిన ప్రక్రియ పూర్తికాకపోవడం వెనుక కొంతమంది వ్యూహాత్మకంగానే చక్రం తిప్పుతున్నట్లు తెలుస్తోంది. తమ కనుసన్నల్లోనే అన్నీ జరగాలనే ఆలోచనతో ఈ వ్యవహారం సాగుతున్నట్లు చర్చ సాగుతోంది. అసలు జెడ్‌పి చైర్మన్ నియామకం జరిగేనా అనే అనుమానాలు సైతం నెలకొన్నాయి. ఏదేమైనా జిల్లా ప్రథమ పౌరుని అంశంలో ప్రభుత్వ తీరు వివాదాస్పదంగా మారే పరిస్థితులు కన్పిస్తున్నాయి.

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంతి

ప్రత్యేక తరగతులను వినియోగించుకోవాలి

జిల్లా కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - పాలకోడేరు

పదో తరగతి తప్పిన విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక తరగతలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సూచించారు. మండలంలో కుముదవల్లి, పాలకోడేరు, గరగపర్రు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదో తరగతి తప్పిన విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడానికి మోడల్ పేపర్లను అందజేయడం, చదివించడం, చదివింది రాయించడం వంటివి చేయడం ద్వారా ఉత్తీర్ణతకు దోహదపడతాయన్నారు. సప్లిమెంటరీ పరీక్షలకు తక్కువ రోజులు గడువు ఉందని, అలాగే సాంఘిక సంక్షేమం, బిసి సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు కూడా ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకటరమణ, తహశీల్దారు షేక్ హుస్సేన్, ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

కలెక్టర్ ప్రశాంతి అసంతృప్తి

పాలకోడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మహేష్ లేకపోవడం, పదో తరగతి పరీక్షల్లో తప్పిన విద్యార్థులకు తరగతులు నిర్వహించకపోవడం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్ఎం ఎక్కడికి వెళ్లారు, ప్రత్యేక తరగతులు ఎక్కడ నిర్వహిస్తున్నారు, ఎంతమంది విద్యార్థులు వస్తున్నారని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయుల నుంచి సరైన సమాధానం రాకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసి సంబంధిత వారిపై చర్యలు తీసుకోవాలని డిఇఒను ఆదేశించారు. గరగపర్రు ఉన్నత పాఠశాల వద్ద చెత్త కుప్పలను చూసి పరిశుభ్రతపై ఆరా తీశారు. పాఠశాల ప్రహరీ నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి, ఇంజినీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు.

గరగపర్రు హామీలు అమలు చేయాలి

ఐడియా - ఐద్వా వ్యవస్థాపకులు రాజా సుందర్ బాబు

ప్రజాశక్తి - పాలకోడేరు

గరగపర్రు దళితులకు మంత్రులు, ఎంఎల్ఎలు, జిల్లా అధికారుల సమక్షంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఐడియా - ఐద్వా వ్యవస్థాపకులు గొల్లమూడి రాజా సుందర్ బాబు కోరారు. కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ప్రశాంతిని రాజా సుందర్ బాబు, గరగపర్రు సాంఘిక బహిష్కరణ న్యాయ పోరాట కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. సందర్భంగా రాజా సుందర్ బాబు మాట్లాడుతూ గతంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్‌పి, అప్పటి మంత్రి శ్రీరంగనాథరాజు ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కారానికి లిఖితపూర్వకంగా హామీ ఇచ్చారన్నారు. ఆ హామీలు అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. స్పందించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నివేదికను పరిశీలించి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన వారిలో గరగపర్రు సాంఘిక బహిష్కరణ బాధితులు కమిటీ నాయకులు ఉన్నారు.

తణుకు : హెడ్‌నర్స్‌కు వినతిపత్రం అందజేస్తున్న నేతలు

తాడేపల్లిగూడెంలో..

పాలకోడేరు: వేంద్రలో ఆందోళన చేస్తున్న కార్మికులు

ఇఎస్ఐ ఆసుపత్రులను బలోపేతం చేయాలి

డిస్పెన్సరీల వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నాలు

ప్రజాశక్తి - తణుకురూరల్

ఇఎస్ఐ ఆసుపత్రులను బలోపేతం చేసి కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజారామ్మోహన్‌రాయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఇఎస్ఐ డిస్పెన్సరీ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, అనంతరం హెడ్‌నర్స్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. నిబంధనలకు అనుగుణంగా డాక్టర్స్, సిబ్బందిని వెంటనే నియమించాలని, కరోనా ముందు ఉన్న ప్రారంభ సమయాన్ని తిరిగి కొనసాగించాలని, ప్రయివేటు ఆసుపత్రికి ఉన్న బకాయిలు చెల్లించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాయ్ మాట్లాడుతూ జిల్లాలో ఇఎస్ఐ కార్మికులకు నాణ్యమైన వైద్యసేవలందించాలన్నారు. డిస్పెన్సరీలో ఉండాల్సిన డాక్టర్లు, సిబ్బంది లేక వైద్యం పూర్తి స్థాయిలో అందడం లేదన్నారు. ఇఎస్ఐని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇఎస్ఐను ప్రయివేటీకరించాలని ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. జిల్లాలో అన్ని చోట్లా 30 పడకల ఆసుపత్రులను నిర్మించాలన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి పివి ప్రతాప్, ఉపాధ్యక్షులు కామన మునిస్వామి మాట్లాడుతూ తణుకులోని ఇఎస్ఐ డిస్పెన్సరీలో ఖాళీగా ఉన్న డాక్టర్స్, సిబ్బందిని వెంటనే నియమించాలని, ప్రాణాంతకమైన జబ్బులకు మందులు అందుబాటులో ఉంచాలని కోరారు. గైనిక్ డాక్టర్‌ను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు వల్లూరి వెంకటేశ్వరరావు, నాయకులు గార రంగారావు, ఎం.నాగేంద్రకుమార్, జె.శ్రీనివాసరాజు, ఎన్.పవన్‌కుమార్, తోట నాగేంద్ర, కె.రాణి, బి.మణి, వై.మంగ, ఎస్.పార్వతి, టి.దుర్గ, కె.నవీన్, ఎం.గణేష్, కె.సురేంద్ర, రమేష్, సుధాకర్ పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : ఇఎస్ఐని ప్రయివేటీకరణ చేయాలనే కేంద్ర ప్రభుత్వ ఆలోచనలు విరమించుకోవాలని కోరుతూ సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఇఎస్ఐ డిస్పెన్సరీ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్మికులకు ఉపయోగకరమైన హాస్పటల్లో సరైన సదుపాయాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. మందులు, తదితర సదుపాయాలతో పాటు డిస్పెన్సరీలో డాక్టర్ లేకపోవడం దారుణమన్నారు. పట్టణంలో వందల మందికి ఉపయోగకరంగా ఉండాల్సిన ఇఎస్ఐ హాస్పిటల్లో డాక్టర్ సక్రమంగా లేకపోవడంతో గత వారం రోజుల నుంచి హాస్పిటల్‌కు వచ్చిన రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే రానున్న కాలంలో సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి 3ఎఫ్ యూనియన్ నాయకులు టి.గణేష్, వి.సత్యనారాయణ, కనకరాజు, ప్రసాద్ బాబు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ధనాల దానయ్య, ఎస్.సతీష్, అల్లం పద్మ నాయకత్వం వహించారు.

ఇఎస్ఐ ఆసుపత్రిలో మందులు, సిక్ వేతనాలు, నిరుద్యోగ భృతి తదితర సౌకర్యాలు కల్పించాలని కోరుతూ గూడెం ఇఎస్ఐ ఆసుపత్రి వద్ద పెంటపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం డాక్టర్ ప్రవీణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, చిర్ల పుల్లారెడ్డి మాట్లాడుతూ ఈ ఆసుపత్రిలో ఇఎస్ఐ రోగులు సుమారు 50 వేల మంది ఉన్నారని, హాస్పిటల్‌లో రెగ్యులర్ డాక్టర్ లేరని, ఉన్నా డాక్టర్ రెండు రోజులు రాజమండ్రి, రెండు రోజులు నిడదవోలు ఒక రోజు తాడేపల్లిగూడెం విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో రోగులకు న్యాయం ఎలా జరుగుతుందని తెలిపారు. తాడేపల్లిగూడెం ఎస్ఐ హాస్పిటల్‌లో సిబ్బంది కొరత అధికంగా ఉందని, 11 మంది ఉండాల్సింది, ఐదుగురు మాత్రమే పనిచేస్తున్నారని, మిగతా ఖాళీలను భర్తీ చేయాలని తెలిపారు. ల్యాబ్ సౌకర్యం కల్పించాలని, రోగులకు తగిన మందులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్లంపల్లి రామకృష్ణ, కె.రమేష్, జె.శ్రీనివాస్, కరక వెంకట్రావు, కొల్లి రామకృష్ణ పాల్గొన్నారు

పాలకొల్లు : ఇఎస్ఐ సేవలు కార్మికులకు అందించాలని సిఐటియు మండల కార్యదర్శి జవ్వాది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో గుబ్బల సత్యనారాయణ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వేతనాల నుంచి ఇఎస్ఐ కట్ చేస్తూ సేవలు అందించకపోవడం సరికాదన్నారు. ఇప్పటి వరకూ సేవలందించిన వైద్యులు రిటైర్మెంట్ పేరుతో ఐదు నెలలుగా సేవలు నిలిపివేశారన్నారు. రిటైర్మెంట్ స్థానంలో కొత్త వారిని తీసుకోకుండా కార్మికులకు వైద్య సేవలు దూరం చేస్తోందన్నారు. పాలకొల్లు నియోజకవర్గ స్థాయిలో 2 వేల మంది సేవలు పొందుతున్నారన్నారు. ఈ సమావేశంలో సిఐటియు నేతలు దేవ సుధాకర్, కె.సుబ్బారావు, తమ్మా సూర్యారావు, పెచ్చెట్టి సత్యనారాయణ, ప్రసాద్ పాల్గొన్నారు.

భీమవరం : భీమవరంలో ఇఎస్ఐ 100 పడకల ఆసుపత్రిని నిర్మించాలని, వివిధ పరిశ్రమలు, షాపుల్లో పనిచేస్తున్న కార్మికులందరినీ ఇఎస్ఐలో నమోదు చేయించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ఇఎస్ఐ డిస్పెన్సరీ హాస్పిటల్ వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి బి.వాసుదేవరావు మాట్లాడారు. భీమవరం పరిసర ప్రాంతం పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చెందుతోందని, జిల్లా కేంద్రంగా ప్రభుత్వం ప్రకటించింది కానీ వంద పడకల ఆసుపత్రి లేక కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చిన్న రోగాలకు కూడా రాజమండ్రి లేక విజయవాడ పంపుతున్నారని దీంతో కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. ఇఎస్ఐ భీమవరం డిస్పెన్సరీలో పర్మినెంట్ డాక్టర్ లేక కార్మికులకు వైద్యం అందడం లేదని, మహిళా డాక్టర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. అనంతరం వైద్యులకు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో సిఐటియు జిల్లా నాయకులు ఎం.ఆంజనేయులు ఇంజెటి శ్రీను, కలిపిండి సత్యనారాయణ, కె.గోపాల్‌రాజు, బంగారు వరలక్ష్మి, బద్ది రాము, జి.కనకారావు, మేకల అప్పారావు పాల్గొన్నారు.

పాలకోడేరు : వేంద్రలోని ఇఎస్ఐ డిస్పెన్సరీలో దాదాపు 1200 మంది కార్మికుల వరకూ వైద్యం చేయించుకుంటున్నారని అయితే ఈ డిస్పెన్సరీని భీమవరంలో కలిపేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి గోపాలన్ తెలిపారు. తక్షణం ఈ చర్యలను ఆపాలని, డిస్పెన్సరీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం గోపాలన్ మాట్లాడుతూ వేంద్రలో డిస్పెన్సరీ కొనసాగించాలని డిమాండ్ చేశారు. వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్, ఇతర సిబ్బందిని నియమించాలని పేర్కొన్నారు. మెరుగైన మందులను సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమాలో సిఐటియు ప్రధాన కార్యదర్శి వైఎస్ఎన్.మూర్తి, వి.సుబ్బయ్య, టి.సుబ్రహ్మణ్యం, సిహెచ్ దుర్గారావు, ఎం.తాతారావు పాల్గొన్నారు.

పెర్కిపాలెంలో కూలీలనుద్దేశించి మాట్లాడుతున్న జక్కంశెట్టి సత్యనారాయణ

ఉపాధి హామీని నిర్వీర్యం చేయొద్దు : వ్యకాస

ప్రజాశక్తి - వీరవాసరం

ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడిచేలా ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా రెండు పూటలా మస్టర్ విధానాన్ని రద్దు చేయాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జుత్తుగ నరసింహమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పెర్కిపాలెంలో ఉపాధి కూలీల పని ప్రాంతంలో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా సత్యనారాయణ, నరసింహమూర్తి మాట్లాడుతూ మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీకి బడ్జెట్లో నిధుల కోత పెట్టారన్నారు. కరోనా కష్ట కాలంలో కూలీల ఆకలి చావుల్లేకుండా ఉపాధి హామీ పనులు కాపాడాయన్నారు. అంత ప్రాధాన్యత కలిగిన చట్టానికి నిధులు తగ్గించడం సిగ్గుచేటు అన్నారు. మండల అధ్యక్ష కార్యదర్శులు పోతుల మృత్యుంజయ, బొబ్బనపల్లి సూర్యచంద్రరావు, జిల్లా మహిళా కన్వీనర్ జె.వెంకటలక్ష్మి మాట్లాడారు. కనీస వేతనం రూ.600 ఇచ్చి, పని దినాలు 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.త్రిమూర్తులు, పోతుమేని సత్యవతి, మహేశ్వరి, పీతల కొండాలమ్మ, పీతల దుర్గ, పి.నరసమ్మ, పి.రాంబాబు, పేరం దుర్గ పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: ఉపాధి హామీలో రద్దు చేసినవన్నీ పునరుద్ధరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కండెల్లి సోమరాజు డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పర్యటన భాగంగా శుక్రవారం అప్పారావుపేట, గొల్లగూడెం పని ప్రదేశాలను సందర్శించి ఉపాధి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూలీలు మాట్లాడుతూ అప్పారావుపేటలో నెలరోజుల క్రితం పనులు ఆపేశారని, తిరిగి ఇప్పుడే ప్రారంభిస్తున్నారని తెలిపారు. సమ్మర్ అలవెన్స్ పునరుద్ధరించాలని, రూ.600 వేతనం ఇవ్వాలని, కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. అందరికీ పని కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎడవల్లి శ్రీనివాస్, కట్టా వెంకటరావు, ఆరుగొల్లు వీర వెంకటరావు, మాగంటి సాయమ్మ, పట్టా వెంకటరత్నం, ఎస్‌కె బేబీ పాల్గొన్నారు.

ఆచంట : గ్రామీణ పేదలకు పట్టెడన్నం పెడుతున్న ఉపాధి హామీ చట్టాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడం పోయి నిర్వీర్యం చేయడానికి మోడీ ప్రభుత్వం పూనుకుందని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం విమర్శించారు. మండలంలోని ఆచంట వేమవరం పంచాయతీ పరిధి వేమవరం పెంటలో శుక్రవారం ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలకు రూ.272 కూలి ఎక్కడా అమలు జరగడం లేదన్నారు. కాలువ బోదెల్లో చెత్త తీయడానికి మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, గాజు పెంకులు కాలుకు గుచ్చుకొని గాయాల పాలవుతున్నారని కూలీలు ఆయన వద్ద వాపోయారు. అనంతరం బలరాం మాట్లాడుతూ వ్యవసాయంలో ఆక్వా, రియల్ ఎస్టేట్, యంత్రాలు వచ్చిన తర్వాత పనులు మరింత తగ్గాయన్నారు. వేసవి అలవెన్సులు, మెడికల్ కిట్లు, ప్లే స్లిప్పులు, మజ్జిగ తాగునీరు, టెంట్లు, వేసవి పనిముట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్, సిపిఎం నాయకులు సిర్రా నరసింహమూర్తి, వర్దిపర్తి అంజిబాబు, కొండేటి సత్యనారాయణ, మోహన్‌రావు పాల్గొన్నారు.

పోడూరు : పేదలను కొట్టి పెట్టుబడిదారులకు పెడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని సిపిఎం మండల కార్యదర్శి పిల్లి ప్రసాద్ తెలిపారు. సిపిఎం ఆధ్వర్యంలో జగన్నాథపురంలో ఉపాధి హామీ పనుల్లో భాగంగా కూలీలను కలిసి వారి సమస్యలడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యాసర సరుకుల ధరలకు అనుగుణంగా పూటకు రూ.600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏడుకొండలు, తానేటి రామకృష్ణ పాల్గొన్నారు.

తణుకురూరల్ : మోడీ కబంధ హస్తాల నుంచి ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బళ్ల చినవీరభద్రరావు అన్నారు. ఇరగవరం మండలం కొత్తపాడు గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలతో వారు మాట్లాడారు. వీరభద్రరావు మాట్లాడతూ ఉపాధి హామీని పటిష్టంగా అమలు చేయకుండా బిజెపి నీరుగార్చే ప్రయత్నం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కడలి సుబ్బారావు, కొప్పిశెట్టి శ్రీరామ్మూర్తి, దొంగ కొండమ్మ, పిల్లి పద్మ, పొట్ల సత్తిబాబు, తోరం మణి, జుత్తిగ సత్యనారాయణ పాల్గొన్నారు.

పెనుమంట్ర : ఉపాధి పని ప్రదేశాల్లో టెంట్లు, తాగునీరు తదితర సౌకర్యాలు కల్పించాలని కౌలు రైతులు సంఘం జిల్లా అధ్యక్షులు కూసంపూడి సుబ్బరాజు తెలిపారు. బ్రాహ్మణ చెరువులో పనిచేస్తున్న ఉపాధి కార్మికులను సుబ్బరాజు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రెండు పూటలా పని విధానం రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బొంతు శ్రీరామశెట్టి, చదలవాడ చిన్నబ్బులు, కొప్పిశెట్టి సత్యనారాయణ, కె.బేబీ, గంగాభవాని పాల్గొన్నారు.

పిహెచ్‌సిల్లో అదనపు గదుల నిర్మాణానికి చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

మారుమూల ప్రాంతాలకు వైద్య సేవలను మరింత విస్తరించే దిశగా 13 పిహెచ్‌సిల్లో ఆరు పడకలతో అదనపు గదుల నిర్మాణం చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్లో వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణంపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో మారుమూరు ప్రాంతంలోని 13 పిహెచ్‌సిల్లో ఆరు పడకలతో అదనపు గదుల నిర్మాణాలకు రూ.కోటీ 28 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. తుందూరు, విఆర్‌గూడెం, వల్లూరు, మంచిలి, ఉండి, ఆలమూరు, యలమంచిలి, పెనుమంట్ర, పెంటపాడు, సిద్ధాంతం, మార్టేరు, తూర్పుతాళ్ళ, ఎండగండి పిహెచ్‌సిల్లో నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. వీటి నిర్మాణాలకు వెంటనే చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో ఐదు బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు ఒక్కొక్కటీ రూ.50 లక్షల వ్యయంతో నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. నరసాపురం మండలం ఎల్‌బి.చర్ల, యలమంచిలి మండలం దొడ్డిపట్ల, ఉండి మండలం యండగండి, పోడూరు మండలం పోడూరు, అత్తిలి మండలం అత్తిలి పిహెచ్‌సిల్లో ఈ నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో హెల్త్ క్లినిక్స్ నోడల్ అధికారి కీర్తి, జిల్లా పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారి కెఎస్ఎస్.శ్రీనివాసరావు, డ్వామా పీడీ ఎస్‌టివి.రాజేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు ఏలూరులో ఎపి జెఎసి అమరావతి ప్రాంతీయ సభ

ఏలూరు అర్బన్: ఉద్యోగుల సమస్యలపై ఈ నెల 27న శనివారం ఏలూరులో నిర్వహించే ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయాలని ఎపి జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదర్‌రావు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ భవన్‌లో సదస్సు ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆందోళన ప్రారంభించాక పలు అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని, అన్ని సమస్యలు పరిష్కరించే వరకూ పోరుబాట సాగుతుందని స్పష్టం చేశారు. ఏలూరులో జరిగే ప్రాంతీయ సదస్సుకు ఉద్యోగులు వేలాదిగా హాజరై ఉద్యోగుల ఐక్యతను ప్రభుత్వానికి చాటాలన్నారు.

ఉపాధి నిధులను సర్పంచులకే అప్పగించాలి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

జాతీయ ఉపాధి హామీ కింద వచ్చే కేంద్ర నిధులను ఉపాధి హామీ చట్టం-2006 ప్రకారం గ్రామ పంచాయతీలకు ఇచ్చి సర్పంచులచే ఖర్చు చేయించాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవిబి.రాజేంద్రప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎపి సర్పంచుల సంఘం, ఎపి పంచాయతీరాజ్ ఛాంబర్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సర్పంచుల సదస్సు శుక్రవారం స్థానిక మినీ బైపాస్ రోడ్డులోని ఫంక్షన్ హాలులో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సుమారు రెండు సంవత్సరాల క్రితం ఎన్నికైన సర్పంచులు పలు ఇబ్బందులు పడుతున్నారని, రాజ్యాంగబద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులు, అధికారాలను ఇవ్వకపోగా, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 14, 15వ ఆర్థిక సంఘం నిధులు సైతం దారిమళ్లించిందని విమర్శించారు. పంచాయతీల నిధులను వెంటనే వెనక్కివ్వాలని, లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. పంచాయతీల విద్యుత్ బిల్లులు, క్లాప్ మిత్రల జీతాలు సర్పంచులు ఎవరూ కట్టొద్దని, పాత పద్ధతిలోనే వాటిని రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని కోరారు. సచివాలయాల పేరుతో ఎంఎల్ఎలకు ఇస్తున్న రూ.20 లక్షలు గ్రామ పంచాయతీలకే ఇచ్చి సర్పంచుల ద్వారానే అభివృద్ధి చేయాలన్నారు. సర్పంచులకు, ఎంపిటిసిలకు రూ.15 వేలు, ఎంపిపిలకు, జెడ్‌పటిసిలకు రూ.30 వేలు గౌరవ వేతనం ఇవ్వాలని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీముత్యాలరావు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షునిగా పాలడుగు లక్ష్మణరావు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా తమ్మిశెట్టి సత్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు కడలి గోపాలరావు, నేతలు పిల్లి సత్తిరాజు, పగడాల రమేష్, గల్లా తిమోతి, వానపల్లి ముత్యాలరావు, చుక్కా ధనుంజయయాదవ్, సర్పంచులు పాల్గొన్నారు.

బిజెపి విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి

తాడేపల్లిగూడెం : బిజెపి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని సిపిఎం సెక్రటేరియట్ సభ్యులు చింతకాయల బాబూరావు తెలిపారు. స్థానిక ఉల్లిపాయల మార్కెట్ యూనియన్ ఆఫీస్ వద్ద చల్లా చంద్రరావు అధ్యక్షతన ఉల్లిపాయలు మార్కెట్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా బాబూరావు మతోన్మాదం దాని ప్రమాదం అంశంపై మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మన లౌకిక విధానానికి, రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా పరిపాలన సాగిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, చీర్ల పుల్లారెడ్డి, కమిటీ సభ్యులు కారక వెంకట్రావు, గొర్రెల శ్రీను, వర్రి జోగి, సిరప్ గణేష్, చీర వెంకన్న, దొర్లు సీతయ్య, సిరప్ మహేష్ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే లక్ష్యం : ఎంఎల్ఎ

భీమవరం రూరల్ : రైతే దేశానికి వెన్నెముక అని, రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని యనమదుర్రు, గునుపూడి, భీమవరంకు చెందిన పలువురు రైతులకు శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో 10 పవర్ టిల్లర్లు, ట్రాక్టర్లు ఆయన అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 పవర్ టిల్లర్లు, ఒక ట్రాక్టర్‌కు సంబం ధించి రూ.9 లక్షల 97 వేల 566 ప్రభుత్వం సబ్సిడీగా అందించిందని తెలిపారు.

ఫ్రైడే - డ్రైడేలో ఎంఎల్‌సి శ్రీనివాస్

పాలకొల్లు : స్థానిక 22వ వార్డు రామారావు పేట, వీవర్స్ కాలనీలోని పిహెచ్‌సి పరిధిలో ప్రతి శుక్రవారమూ జరిగే ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి పారిశుధ్యం, పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల గురించి వైద్య సిబ్బందితో కలిసి ప్రజలకు అవగాహన కలిగించారు. వీవర్స్‌కాలనీలో నిర్మిస్తున్న ఆరోగ్య కేంద్రం పనులను పరిశీలించారు. త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

ప్రజలకు అందించే సేవల ద్వారానే గుర్తింపు

పాలకోడేరు : ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు అందించిన సేవల ద్వారానే గుర్తింపు లభిస్తుందని పాలకోడేరు ఎస్ఐ శ్రీనివాసరావు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ భాస్కర్‌రావు, కానిస్టేబుల్ శంకర్‌లకు శుక్రవారం అభినందన సత్కర సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైటర్ ధనుష్ జయరాజు, కోర్టు కానిస్టేబుల్ నాగరాజు, కానిస్టేబుల్ తేజ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

పాలకొల్లు రూరల్ : మండలంలోని ఎంఎల్‌హెచ్‌పిల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ ద్వారా లంకలకోడేరు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ అడ్డాల ప్రతాప్‌కుమార్‌కి శుక్రవారం వినతిపత్రం అందతించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ జివి.ప్రశాంతి, పి.సుజాత, బి.రాజశ్రీ, ఇ.స్రవంతి, బి.దేవి పాల్గొన్నారు.

ప్రకాశం పంతులు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - భీమవరం రూరల్


ఆర్‌డిఒ దాసిరాజుకు వింతపత్రం అందజేస్తున్న ప్రకాశం పంతులు విగ్రహ ప్రతిష్ట కమిటీ సభ్యులు

టంగుటూరు ప్రకాశం పంతులు విగ్రహాన్ని భీమవరం ప్రకాశం చౌక్‌లో నెలకొల్పాలని ఆర్‌డిఒ దాసి రాజుకు టంగుటూరి విగ్రహ ప్రతిష్ట కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ 15 ఏళ్లుగా ప్రకాశం చౌక్‌లో ప్రకాశం పంతులు విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని ప్రయత్నం చేస్తున్నామని, ప్రజా ప్రతినిధులను, అధికారులను కలిశామని, జిల్లా కేంద్రం ఏర్పడిన సందర్భంలో జిల్లా కలెక్టర్ ఈ విషయంపై స్పందించాలని కోరుతున్నామని అన్నారు. అనంతరం ఆర్‌డిఒ దాసి రాజుకు కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన ఆర్‌డిఒ మాట్లాడుతూ తప్పక ఈ విషయంపై సంబంధిత అధికారులకు తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో భట్టిప్రోలు శ్రీనివాసరావు, గొట్టుముక్కల రామరాజు, షేక్ రబ్బానీ, ఉండపల్లి రమేష్ నాయుడు, లింగమూర్తి, రామ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

నివాసాల వద్ద ఆక్వా చెరువుల తవ్వకాలు ఆపాలి

ప్రజాశక్తి - కాళ్ల

నివాసాల పక్కన ఆక్వా చెరువుల తవ్వకాలను నిలుపుదల చేయాలి సిపిఎం మండల కార్యదర్శి గొర్ల రామకృష్ణ అన్నారు. కాళ్లలో ఎస్‌సి హాస్టల్ పక్కన తవ్వుతున్న ఆక్వా చెరువును శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆక్వాజోన్ పేరుతో బంగారంలా పండే భూములను ఆక్వా చెరువులుగా మార్చడం దారుణమన్నారు. నివాసాల పక్కన ఆక్వా చెరువులకు అనుమతి ఇవ్వడం అధికారుల ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. నివాసాల దగ్గర్లో చెరువులు తవ్వ కూడదని చట్టం చెబుతున్నా పది మీటర్లు కూడా దూరం లేకుండగా చెరువు తవ్విస్తే కాలనీలో గాలి, నీరు కాలుష్యంతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. నివాసాల పక్కన చెరువులకు అనుమతివ్వాలని రైతులు కోరినప్పుడు అధికారులు ప్రజాభిప్రాయం సేకరించాలన్నారు. వెంటనే పైఅధికారులు కలగజేసుకుని పర్మిషన్ రద్దుచేసి చెరువు తవ్వకాలను ఆపాలని డిమాండ్ చేశారు.

వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలి

భీమవరం రూరల్ : పట్టణంలోని మెంటేవారితోటలోని సుందరయ్య భవనంలో ఈ నెల 28న వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని, దీన్ని వినియోగించుకోవాలని అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ వైద్య సేవా కేంద్రానికి చెందిన వి.రాధాకృష్ణ, వసుధ ఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాదరాజు కోరారు. అందరికీ వైద్య సహాయం అందించాలన్న ఆలోచనతో అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ వైద్య సహాయ కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. విజయవాడకు చెందిన డాక్టర్ గోపాలం శివన్నారాయణ క్యాంపులో మన హాస్పిటల్స్ వైద్యులు డి.సందీప్ వర్మ వైద్య సేవలందిస్తారన్నారు. ఈ క్యాంపునకు జిల్లా వైద్య శాఖాధికారులను ఆహ్వానిస్తున్నామన్నారు. శిబిరానికి వచ్చేవారు. బిపి, షుగర్ పరీక్షలు బయట చేయించుకుని ఆ రిపోర్టులు తీసుకొని మెడికల్ క్యాంపునకు రావాలన్నారు. అలాగే పాత రిపోర్టులు, మందులు కూడా తీసుకురావాలన్నారు.

పేదలకు అండగా కొవ్వలి ఫౌండేషన్

ప్రజాశక్తి - మొగల్తూరు

పేదలకు అండగా కొవ్వలి ఫౌండేషన్ ఉంటుందని సంస్థ అధ్యక్షులు నిమ్మకాయల గోపాలరావు అన్నారు. శుక్రవారం కెపి.పాలెంకు చెందిన ఈవన రాధాకృష్ణకు, పక్షవాతంతో బాధపడుతున్న చేగొండి నాగ శ్రీనివాసరావుకు కొవ్వలి ఫౌండేషన్ సమకూర్చిన మందులు, నిత్యావసర సరుకులు, ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదలకు అండగా ఉండేందుకు సంస్తను కొవ్వలి ఫౌండేషన్ ఛైర్మన్, టిడిపి నాయకులు యత్తిరాజ రామ్మోహన్ నాయుడు నెలకొల్పారన్నారు. ఎ

నిబంధనల ప్రకారం పని చేయాలి

ప్రజాశక్తి - పాలకోడేరు

ప్రతిఒక్కరూ నిబంధనల ప్రకారం పని చేయాలని జిల్లా పంచాయతీ అధికారి జివికె.మల్లికార్జునరావు చెప్పారు. పాలకోడేరు మండల పరిషత్ కార్యాలయంలో పాలకోడేరు, వీరవాసరం మండలాలకు చెందిన సచివాలయాల కార్యదర్శులతో సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. జిల్లాలో ఉన్న అనధికారిక లే అవుట్లతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వీటిపై తక్షణం చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు మల్లికార్జునరావు సూచించారు.

రైతులకు మేలు చేకూర్చేలా చర్యలు

ప్రజాశక్తి - భీమవరం

లాభసాటి నిర్ణయాలతో రైతులకు మరింత మేలు చేకూర్చేలా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం నిర్వహించారు. సలహా మండలి అధ్యక్షులు కైగాల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడారు. రైతులకు అందించేందుకు 1.08 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను ఏడాది మొత్తానికి అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కస్టమ్ హైరింగ్ సెంటర్లలో రూ.13.30 కోట్ల విలువైన వ్యవసాయ పరికరాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. తొలుత మండల స్థాయి వ్యవసాయ సలహా కమిటీ సమావేశంలోనీ తీర్మానాలను జిల్లాస్థాయి సమావేశంలో చర్చించారు.

భవనం ప్రారంభిస్తున్న విజయకుమార్, గోయింకా

ఘనంగా లయన్స్‌క్లబ్ స్వర్ణోత్సవాలు

ప్రజాశక్తి - ఆకివీడు

లయన్స్ క్లబ్ ఆఫ్ ఆకివీడు స్వర్ణోత్సవ వేడుకలు శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. స్థానిక లయన్స్ ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన భవనాన్ని లయన్స్ అంతర్జాతీయ మాజీ డైరెక్టర్ వి.విజయకుమార్ రాజు, మాజీ గవర్నర్ గోయింకా సంయుక్తంగా ప్రారంభించారు. అనంతరం లయన్స్ వీ కన్వెన్షన్ హాలులో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

విద్యార్థులకు పలు అంశాలపై శిక్షణ

ప్రజాశక్తి - భీమవరం రూరల్

చేతి వృత్తులు, కాగిత బొమ్మల తయారీపై శిక్షణ కార్యక్రమాన్ని వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా జిల్లా గ్రంథాలయ శాఖ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాఫ్ట్ టీచర్లు కె.జాన్సి, ఎం.భవాని మాట్లాడుతూ భూమిపై ఏ వస్తువూ వ్యర్థం కాదన్నారు. చేతి వృత్తి ద్వారా అనేక మంది జీవనోపాధి పొందుతున్నారన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కాగిత సంచులను తయారుచేయడం అభినందనీయమన్నారు. విద్యార్థి దశ నుంచే బాలలు ఇటువంటి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం బహుమతులను అందించారు. బాలలకు చిత్రలేఖనంపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయి, లైబ్రేరియన్ వెంకటేశ్వరరావు, అరసవల్లి సుబ్రహ్మణ్యం, డి.రామనాగేశ్వరరావు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : తాడేపల్లిగూడెం ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ తరగతుల్లో విద్యార్థులకు శుక్రవారం యోగాపై యోగా శిక్షకురాలు దుర్గమ్మ అవగాహన కల్పించారు. గ్రంథాలయాదికారి వానపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతిరోజు విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలన్నారు.

పాలకొల్లు : వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా పాలకొల్లు శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు శుక్రవారం బొమ్మలు, బ్యాగులు స్పాంజితో తయారీని నేర్పించారు. యోగా గురువు కెవివి.సత్యనారాయణ యోగాసనాలపై తర్ఫదునిచ్చారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు పి.గోఖల నీతి కథలు బోధించారు. గ్రంథాలయ అధికారి వి.శాంతకుమారి పాల్గొన్నారు.

వాలంటీర్ల పాత్ర కీలకం : ఎంఎల్ఎ

పెనుమంట్ర : ప్రభుత్వ సేవలను ఇంటింటికీ అందించడంలో వాలంటీర్ల పాత్ర కీలకమని ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. మండల స్థాయిలో సాయినాథ్ కళ్యాణ మండపంలో ఎంపిపి కర్రి వెంకటనారాయణ రెడ్డి (వాసురెడ్డి) ఆధ్వర్యంలో గ్రామ సచివాలయంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.

ఆకివీడు : మండలంలోని అయిభీమవరం, మందపాడు, చెరుకుమిల్లి, కుప్పనపూడి, అజ్జమూరు గ్రామాల్లోని ఉత్తమ వాలంటీర్లకు శుక్రవారం సేవా పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు కనుమూరి ఆనంద వర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో వైసిపి ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎల్.నరసింహరావు హాజరయ్యారు.

ఉండి : ఉండి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో ఉండి, పెదపుల్లేరు, కలిసిపూడి, చెరుకువాడ, అర్తమూరు గ్రామాల వాలంటీర్లకు నిర్వహించిన వాలంటీర్ల వందనం కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ పివిఎల్.నరసింహరాజు పాల్గొన్నారు.

పాలకోడేరు : కోరుకొల్లు, మైప గ్రామాల్లోని వాలంటీర్లకు శుక్రవారం సన్మాన కార్యక్రమాన్ని కోరుకొల్లులో నిర్వహించారు. ఈ సందర్భంగా వాలంటీర్లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ అభివద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మంతెన యోగేంద్ర కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోరుకొల్లు, మైప ఎంపిటిసి సభ్యురాలు తంగేళ్ల మంజుల, కోరుకొల్లు ఉపసర్పంచి సిహెచ్ఎస్.రామాంజనేయరాజు వైసిపి నేతలు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

భీమవరం రూరల్ : రాష్ట్ర వికలాంగుల క్రికెట్ సంఘ ఆధ్వర్యంలో స్థానిక డిఎన్ఆర్ కళాశాల క్రికెట్ క్రీడా మైదానంలో కారుమూరి వికలాంగుల ప్రీమియర్ లీగ్ శుక్రవారం ప్రారంభించారు. పశ్చిమ గోదావరి జిల్లా క్రికెట్ సంఘం ముఖ్య కార్యదర్శి శ్రీనివాస రాజు, భీమవరం మండల అభివృద్ధి అధికారి పద్మనాభరావు, భగవాన్ పూతరేకులు వ్యాపార సంస్థ అధినేత నాగేశ్వరరావు టోర్నమెంట్‌ను ప్రారంభించారు.

మహానాడు విజయోత్సవాన్ని ఆపలేరు : మాజీ మంత్రి పితాని

భీమవరం రూరల్ : రాజమండ్రిలో ఈ నెల 27, 28 తేదీల్లో నిర్వహించే మహానాడు విజయోత్సవాన్ని ఆపడం ఎవరీ తరం కాదని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి, టిడిపి ఆచంట నియోజకర్గ ఇన్‌ఛార్జి పితాని సత్యనారాయణ అన్నారు. గతేడాది నవంబర్ 23వ తేదీన ప్రారంభమైన ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో స్థానిక ప్రజల వద్ద నుంచి స్వీకరించిన ప్రజాభిప్రాయ సేకరణ పత్రాలను టిడిపి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మికి శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా పితాని మాట్లాడుతూ ఇదేంఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలోని ప్రజాభిప్రాయ సేకరణ పత్రాలను రాజమండ్రిలో జరిగే మహానాడులో ప్రదర్శిస్తామన్నారు.

తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలి

ప్రజాశక్తి - ఆకివీడు

వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నగర పంచాయతీ పాలకవర్గ సమావేశంలో కౌన్సిలర్ మోటుపల్లి కుమారి కోరారు. పాలకవర్గ సమావేశం స్థానిక నగర పంచాయతీ చైర్‌పర్సన్ హైమావతి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమారి మాట్లాడుతూ తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

పాలకొల్లు : సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ పాలకొల్లు శాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార సభ శుక్రవారం నిర్వహించారు. ఈ సభలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంపరాలనారాయణమూర్తి, డాక్టర్ సిహెచ్.బాబ్జి, సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు అడ్డాల సత్యనారాయణ పాల్గొన్నారు. పాలకొల్లు శాఖ అధ్యక్షుడుగా వంగా నరసింహరావు, అసోసియేట్ అధ్యక్షుడుగా కొండ్రెడ్డి సూర్యనారాయణ, కార్యదర్శిగా ముత్యాల రామారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పేరిచర్ల సత్యప్రతాప్‌రాజు, కోశాధికారిగా మాఘం బాల కొండలరావు బాధ్యతలు స్వీకరించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఆకివీడు

జాతీయ రహదారిపై పోలీసుస్టేషన్ వద్ద శుక్రవారం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉలవర్తేనుపేటకు చెందిన సిరిపురపు నాగరాజు (40) శుక్రవారం సాయంత్రం రోడ్డు దాటుచుండగా భీమవరం నుంచి ఆకివీడు వైపు వెళ్తున్న వ్యాన్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో నాగరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

భార్యపై భర్త దాడి

భీమవరం : భార్యపై అనుమానంతో భర్త కత్తెరతో దాడి చేసిన సంఘటన భీమవరంలో సంచలనం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భీమవరానికి చెందిన దంపతులు షేక్ నాగూరు సాబ్, అమీనా బేగం కొంతకాలంగా గొడవలు పడుతున్నారు. ఈ క్రమంలో ఆరు నెలలుగా అమీనాబేగం భర్తకు దూరంగా ఉంటుంది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. పిల్లలిద్దరు తల్లి దగ్గర ఉంటున్నారు. బేగం జీవనోపాధి నిమిత్తం భీమవరం వెంకట రామ థియేటర్ ఎదురుగా ఉన్న మగ్గం షాపులో పని చేసుకుంటుంది. ఈ క్రమంలో భార్యపై అనుమానంతో శుక్రవారం మధ్యాహ్నం అమీన బేగం పనిచేస్తున్న షాపు వద్దకు వచ్చి అందుబాటులో ఉన్న కత్తెరతో ఒక్కసారిగా దాడి చేయడంతో ఆమె స్పృహ కోల్పోయింది. ఆమెను అక్కడివారు ఆసుపత్రికి తరలించారు. అమీనా బేగం తండ్రి షేక్ లాలా సాహెబ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

CHANGE OF NAME

I, KOYYANA DURGA, W/O. KOYYANA NAGESWARA RAO, D.NO. 15-3-6/269, WARD:22, KOTHA COLONY, NARASAPURAM-534275, W.G.DT. A.P. I HAVE CHANGED MY NAME FROM KOYYANI DURGA (OLD NAME) TO KOYYANA DURGA (NEW NAME) HENCE AFTER ALL MY DOCUMENTS AND CORRESPONDENCE WILL BE COUNTINUE WITH MY NEW NAME KOYYANA DURGA

CHANGE OF NAME

I, KOYYANA NAGESWARA RAO, S/O. KOYYANA SURYANARAYANA, D.NO. 15-3-8, NTR COLONY, ROYPETA, NARASAPURAM-534275, W.G..DT. A.P. I HAVE CHANGED MY NAME FROM KOYYANI NAGESWARA RAO (OLD NAME) TO KOYYANA NAGESWARA RAO (NEW NAME) HENCE AFTER ALL MY DOCUMENTS AND CORRESPONDENCE WILL BE COUNTINUE WITH MY NEW NAME KOYYANA NAGESWARA RAO

CHANGE OF NAME

West Godavari District, Bhimavaram Mandal, Gollavanithippa Post, Geddam Santha Kumari, D/o. Yesupadam, W/o. Yesupadam, Aadhar Cards & All Government Card Name **YESUPADAM** but only Passport my Father Name First Ward Rang Mistake Y Place **ESUPADAM** Please Correction to the any Passport Names any Father of my Husband first ward of name.

GEDDAM SANTHA KUMARI
W/o. Yesupadam, Gollavanithippa, Bhimavaram, W.G.Dist.,
Cell: 94900 99187

పేరు మార్పు

ప॥గో॥జిల్లా, భీమవరం మండలం, గొల్లవానితిప్ప గ్రామ కాపురస్తులు గెడ్డం శాంత కుమారి, తండ్రి: ఏసుపాదం మరియు భర్త: ఏసుపాదం అని నా పాస్‌పోర్టులో నా త్రండి పేరు మరియు నాభర్త పేరు **YESUPADAM** కి బదులుగా **ESUPADAM** గా వచ్చినది. నా ఆధార్ కార్డులోని అన్నింటిలోను **YESUPADAM** అని ఉన్నది. కావున నా పాస్‌పోర్టులోని, నాతండ్రి పేరు మరియు నా భర్త పేరు మొదటి అక్షరం మార్చవలసినదిగా కోరుచున్నాను.

గెడ్డం శాంత కుమారి
భర్త: ఏసుపాదం, గొల్లవానితిప్ప పోస్టు, భీమవరం మండలం, ప॥గో॥జిల్లా.
సెల్: 94900 99187

ప్రకటన
మహారాజశ్రీ నూజివీడు 15వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు
ఓ.ఎస్.నెం. 111/2014

బిట్వీన్:
తలారి ఏసోబు మరియొక్కరు ...వాద్ధు
అండ్
తలారి విజయ బాబు మరియు 26గురు ...ప్రతివాదులు

9వ ప్రతివాది:
కొరివి చిన్ని, తండ్రి: లేటు తలారి దేవానందం, భర్త: సెల్వరాజు, సా॥అడవినెక్కలం గొల్లగూడెం, ఆగిరిపల్లి మండలం, కృష్ణా జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా.

పై నెంబరు గల 9వ ప్రతివాతి అయిన కొరివి చిన్నకి శ్రీ కోర్టు వారు దావా సమన్లు ఎన్నిమార్లు బేటాలు కట్టిన తీసుకొనకుండా కాలయాపన చేస్తూ నిరాకరించినందున **ది.26-06-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు గాని మీ తరుపు ప్లీడరు గారు గాని హాజరు కావలసినదిగా ఈ పేపరు ద్వారా తెలియజేయడమైనది.** లేని ఎడల మీ పరోక్షముగా తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా : ది.26-06-2023 ఉదయం గం॥ 10:30 ని॥లకు

పులపాక వీరరాఘవులు
న్యాయవాది, నూజివీడు.

In The Court Of The Hon'ble Principle District Judge Court :: Eluru :: W.G.Dt.
I.A.No. /2023, D.O.P.No. 66/2022

Between:
Pedapati Anusha Madhavi ...*Petitioner*
VS
Pedapati Pradeep Sanjeev Manikumar ...*Respondent*

STEPS PETITION FOLED BEHALF OF THE PETITIONER UNDER ORDER-5 RULE 20 OF CPC

పై నెంబరు పిటీషనులో మీరు రెస్పాండెంటు అయి ఉన్నారు. Pedapati Pradeep Sanjeev Manikumar, S/o. Manikyam, Age 27 Yrs, D.No. 35-46-11, Gandham Vari Street, Church Raod, Tanuku, W.G.Dist., అను వారికి నోటీసులు అమలుకొరకు **ది. 20-06-2023 వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా రోజు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలియజేసు కొనవలసినదిగా తెలియజేయడమైనది.** లేని ఎడల వారి పరోక్షమున సంగతులు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
Adjournment Date : 20-06-2023

BADDI VARAHALA RAO
Eluru, 26-5-23.
Advocate, Eluru.
Cell: 94406 53935

ప్రకటన
మహారాజశ్రీ ఫస్ట్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి / అడిషినల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో నరసాపురం
ఓ.ఎస్.నెం. 350/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం ...వాది
అండ్
తోలేటి భవాని అండ్ అనదర్ ...ప్రతివాదులు

సమన్స్ టు:
డి-1: తోలేటి భవాని, భర్త: పాండురంగారావు, డో.నెం. 22-5, అడవిపాలెం, H/o. కొంతేరు, 4వ బ్లాక్, గగ్గిపర్రు, ఎలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
డి-2: వేముల అశ్వని కుమార్, తండ్రి: భాస్కరరావు, డో.నెం. 22-5-8, 19వ బ్లాక్, బంగారు వారి చెరువు గట్టు, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ఫస్ట్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి /అడిషినల్ జుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపినను అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది.22-06-2023 సం॥రం తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని, కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ
అడ్వకేట్, 3-4-10. జంపా వారి వీధి,
నరసాపురం, 25-5-23.
నరసాపురం-534275, ప॥గో॥జిల్లా.
ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ఫస్ట్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి / అడిషినల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో నరసాపురం
ఓ.ఎస్.నెం. 328/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం ...వాది
అండ్
తోలేటి వెంకట కృష్ణారావు అండ్ అనదర్ ...ప్రతివాదులు

సమన్స్ టు:
డి-1: తోలేటి వెంకటకృష్ణారావు, తండ్రి: నాగరాజు, డో.నెం. 2-30, అడవిపాలెం, H/o. కొంతేరు, 4వ బ్లాక్, గగ్గిపర్రు, ఎలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
డి-2: కట్టా మురళి, తండ్రి: వెంకటేశ్వరరావు, డో.నెం. 5-104, అడవిపాలెం, H/o. కొంతేరు, 4వ బ్లాక్, గగ్గిపర్రు, ఎలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ఫస్ట్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి /అడిషినల్ జుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపినను అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది.22-06-2023 సం॥రం తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని, కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ
అడ్వకేట్, 3-4-10. జంపా వారి వీధి,
నరసాపురం, 25-5-23.
నరసాపురం-534275, ప॥గో॥జిల్లా.
ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ఫస్ట్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి / అడిషినల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో నరసాపురం
ఓ.ఎస్.నెం. 326/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం ...వాది
అండ్
పజ్జూరి పద్మ అండ్ అనదర్ ...ప్రతివాదులు

సమన్స్ టు:
డి-1: పజ్జూరి పద్మ, భర్త: రమేష్, డో.నెం. 4-85, అడవిపాలెం, H/o. కొంతేరు, 4వ బ్లాక్, గగ్గిపర్రు, ఎలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
డి-2: వేముల సావిత్రి, భర్త: లక్ష్మన, డో.నెం. 4-115, అడవిపాలెం, H/o. కొంతేరు, 4వ బ్లాక్, గగ్గిపర్రు, ఎలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ఫస్ట్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి /అడిషినల్ జుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపినను అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది.22-06-2023 సం॥రం తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని, కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ
అడ్వకేట్, 3-4-10. జంపా వారి వీధి,
నరసాపురం, 25-5-23.
నరసాపురం-534275, ప॥గో॥జిల్లా.
ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ఫస్ట్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి / అడిషినల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో నరసాపురం
ఓ.ఎస్.నెం. 324/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం ...వాది
అండ్
మెట్ల సరస్వతి అండ్ అనదర్ ...ప్రతివాదులు

సమన్స్ టు:
డి-1: మెట్ల సరస్వతి, భర్త: కృష్ణమూర్తి, డో.నెం. 4-157, అడవిపాలెం, H/o. కొంతేరు, 4వ బ్లాక్, గగ్గిపర్రు, ఎలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
డి-2: వేముల వర్ధనరావు, తండ్రి: చిరంజీవి, డో.నెం. 4-105, అడవిపాలెం, H/o. కొంతేరు, 4వ బ్లాక్, గగ్గిపర్రు, ఎలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ఫస్ట్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి /అడిషినల్ జుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపినను అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది.22-06-2023 సం॥రం తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని, కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ
అడ్వకేట్, 3-4-10. జంపా వారి వీధి,
నరసాపురం, 25-5-23.
నరసాపురం-534275, ప॥గో॥జిల్లా.
ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ఫస్ట్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి / అడిషినల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో నరసాపురం
ఓ.ఎస్.నెం. 354/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం ...వాది
అండ్
మిద్దె స్వర్ణలత అండ్ అనదర్ ...ప్రతివాదులు

సమన్స్ టు:
డి-1: మిద్దె స్వర్ణలత, భర్త: సుబ్బయ్య, డో.నెం. 22-7, అడవిపాలెం, H/o. కొంతేరు, 4వ బ్లాక్, గగ్గిపర్రు, ఎలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
డి-2: వేముల శ్రీనివాస్, తండ్రి: భాస్కరరావు, డో.నెం. 22-5-8, 19వ బ్లాక్, బంగారు వారి చెరువు గట్టు, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ఫస్ట్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి /అడిషినల్ జుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపినను అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది.22-06-2023 సం॥రం తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని, కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ
అడ్వకేట్, 3-4-10. జంపా వారి వీధి,
నరసాపురం, 25-5-23.
నరసాపురం-534275, ప॥గో॥జిల్లా.
ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ఫస్ట్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి / అడిషినల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో నరసాపురం
ఓ.ఎస్.నెం. 352/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం ...వాది
అండ్
కట్టా పద్మావతి అండ్ అనదర్ ...ప్రతివాదులు

సమన్స్ టు:
డి-1: కట్టా పద్మావతి, తండ్రి: వెంకటేశ్వరరావు, డో.నెం. 5-104, అడవిపాలెం, H/o. కొంతేరు, 4వ బ్లాక్, గగ్గిపర్రు, ఎలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
డి-2: కట్టా మురళి, తండ్రి: వెంకటేశ్వరరావు, డో.నెం. 5-104, అడవిపాలెం, H/o. కొంతేరు, 4వ బ్లాక్, గగ్గిపర్రు, ఎలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ఫస్ట్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి /అడిషినల్ జుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపినను అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది.22-06-2023 సం॥రం తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని, కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ
అడ్వకేట్, 3-4-10. జంపా వారి వీధి,
నరసాపురం, 25-5-23.
నరసాపురం-534275, ప॥గో॥జిల్లా.
ఫోన్: 08814-274628

దస్తావేజులు పోయినవి

పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం గ్రామస్తులు (లేటు) **మేడిచర్ల సత్యనారాయణ గారి కుమారుడు శ్రీధర్** నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా..,

నా క్లయింటు అయిన మేడిచర్ల శ్రీధర్ మరియు వారి సోదరులు మరియు వారి తల్లి గారైన వెంకట నాగరత్నం గార్లు ది.17-05-2017 సం॥రం తేదీన మేడిచర్ల బాలాకుమారి వగైరాల ద్వారా తాడేపల్లిగూడెం పట్టణంలో **కొత్త సర్వే నెం. 16/6లో 407 చ॥గ॥ స్థలంలో గల ఆర్.సి.సి. బిల్డింగులో వారికి గల 1/2 వంతు అనిర్థిష్ట జాయింటు హక్కుని రిజిష్టర్డు హక్కు విడుదల దస్తావేజు నెం. 3214/2017గా** తాడేపల్లిగూడెం సబ్ రిజిష్ట్రారు వారి కార్యాలయంలో రిజిస్ట్రేషన్ పొందియున్నారు. సదరు ఒరిజినల్ దస్తావేజు నా క్లయింటు వద్దయుండి వుండి, ది.12-05-2023 సం॥రం తేదీన నా క్లయింటు వారి సోదరులు కలసి తమ తండ్రి గారి సంవత్సరీకమునకు తాడేపల్లిగూడెం రాగా, అదే రోజు సాయంత్రం 5 గం॥లకు నా క్లయింటు తన వద్ద గల ఒరిజినల్ దస్తావేజుని జిరాక్సు తీయించు నిమిత్తం బస్టాండు వద్ద గల జిరాక్సు సెంటరుకు వచ్చి జిరాక్సు తీసుకున్న దరిమిలా తిరిగి వచ్చు సమయంలో పైన తెలిపిన ఒరిజినల్ దస్తావేజు దారిలో పడిపోయినది. ఎంత వెతికినను ఎక్కడా ఈరోజు వరకూ కనిపించలేదు. కావున పైన తెలిపిన నా క్లయింటు యొక్క ఒరిజినల్ దస్తావేజు ఎవరికైనా దొరికిన ఎడల వెంటనే ఈ క్రింది అడ్రసుకి అందజేయగలరు.

కుసులూరి శివరామకృష్ణ
అడ్వకేట్, ప్లాట్ నెం.304, తిరుమల నివాస్, వెంకటేశ్వర స్వామి గుడి వెనుక, తాడేపల్లిగూడెం, ప॥గో॥జిల్లా.
సెల్: 99490 76266

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు :: ప॥గో॥జిల్లా :: ఏలూరు
ఇ.పి.నెం. 13/2021
ఇన్
ఓ.ఎస్.నెం. 352/2017

బిట్వీన్:
తోట నాగవెంకట సురేష్ నాయుడు ...డి. హెచ్. ఆర్
అండ్
వెన్నవల్లి పత్మ మరియు ఒకరు ...జె.డి. ఆర్స్

పై నెంబరు ఇ.పి.గ్రంధములో డిక్రీ బాకీ రాబట్టుటకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలం వేయుటకు శ్రీ కోర్టు వారు నిర్ణయించినారు. వేలం తేదీ **ది.13-06-2023 ఉదయం గం॥ 10:30 ని॥లకు పై శ్రీ కోర్టు వారి ఎదుట వేలం జరుపబడును.** కాబట్టి వేలంలో పాల్గొనవల్సిన వారు పై కోర్టు వారి ఎదుట హాజరై వేలంలో పాల్గొనవచ్చును.

షెడ్యూలు

ప॥గో॥జిల్లా, పెద్దవేగి మండలం, రామశింగవరం విలేజ్ మరియు పంచాయితీ పరిధిలోని జిరాయితీ మెరక ఆర్.యస్.నెం. 170/3రులో య.2-92ట్లులలో మధ్యన య.0-06 సెంట్లు అనగా చ॥గ॥ 290.4.0లు స్థలం ఇందుల ఆర్.సి.సి. డాబా బిల్డింగునకు హద్దులు: **తూర్పు:** 4 గజముల వెడల్పు గల దారి. **దక్షిణం:** కొమ్మిలి రాంబాబు గారు క్రయము పొందిన భూమి. **పడమర:** తమ్మిశెట్టి శ్రీనివాస్ గారి భూమి. **ఉత్తరం:** అడపా రాంబాబు గారు క్రయము పొందిన భూమి.

ఈ హద్దుల మధ్య య.0-06 సెంట్లు భూమికి సరియగు చ॥గ॥ 290.4.0లు స్థలం యందుల ఆర్.సి.సి.డాబా బిల్డింగు యావత్తు ఈజుమెంటు హక్కులతో సహా.

డి. హెచ్. ఆర్. విలువ : రూ.08,00,000/-
అమీనా విలువ : రూ.14,11,240/-
వేలం తేదీ : ది.13-06-2023

మాగంటి లక్ష్మణ్ కుమార్
కె.వి.ఎస్.సోమయాజి
అడ్వకేట్స్, ఏలూరు.
సెల్: 98852 79889